మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 21 మార్చి 2025 పేజీలు 8

ఎదుల రిజర్వాయర్‌లో భూములు ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి బండరాయిపాకుల

# రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటా

**- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను బారి మెజార్టీతో గెలిపించాలి**

**- ఎమ్మెల్యే తూడి మెఘా రెడ్డి**



**వనపర్తి ప్రతినిధి నేచర్ న్యూస్ :** రైతులకు సాగునీరు అందించే ఎదుల రిజర్వాయర్ లో భూములు మరియు ఇండ్లు కోల్పోయిన కోన్ కలపల్లి బండరాయిపాకుల గ్రామాల రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ప్రతి ఇంటికి నష్టపరిహారం చెల్లించే విధంగా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తుడిమేగా రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలాన్ని ప్రజలందరికీ చేరేలాగా చర్యలు తీసుకోవాలి గ్రామ కార్యదర్శి ఎంపిడిఓపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే గత పది సంవత్సరాలలో గ్రామాలను ధ్వంసం చేశారని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి బండరాయిపాకుల నిర్వాసితులకు తాను అండగా ఉండి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం మరియు హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు అనంతరం రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు కొంకలపల్లి ఆర్ అండ్ ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయన్నారు. గతంలో ఆర్ అండ్ ఆర్ కమిటీలో బయట వ్యక్తులు ఉండేవారని వారిని మార్చి మీ ఇంటి సభ్యులనే కమిటీ మెంబర్లుగా ఉంచామని తెలిపారు గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు ఒక కోటి 80 లక్షల రూపాయలు స్థలమెచ్చిన ప్రజలకు వేశామని తెలిపారు ఇవే కాకుండా నూతన గ్రామాలలో రోడ్స్ విద్యుత్ పనులు అన్ని ఒక్కొక్కటిగా చేస్తున్నామని తెలిపారు అధికారంలోకి వచ్చిన అనాతి కాలంలోనే రేవల్లి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం 14 కోట్ల నిధులు మంజూరు చేశామని వీటితోపాటు రేవెల్లి ఏదుల రోడ్డు మరియు తీగలపల్లి నాగపూర్ రోడ్డు రేవెల్లి ఏదుల రోడ్డు మరియు తీగలపల్లి నాగపూర్ రోడ్డు 31 కోట్లు టెండర్లు కూడా వేసామని తెలిపారు వచ్చే నెలలో రేవెల్లి మండలానికి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలు పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారిచే ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే రేపు మీ గ్రామానికే ఎంపీడీవో వస్తారని మీ సమస్యలను పరిష్కరిస్తారని ఏవైనా సమస్యలుంటే 15 నుండి 20 రోజుల్లో పరిష్కరిస్తారని కొంకలపల్లి గ్రామస్తులకు తెలిపారు ఎవరి మాటలు నమ్మవద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మీ అందరి ఆశీర్వాదం మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



ఓటర్ జాబితా ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా

# రాజకీయ పార్టీలు సహకరించాలి

**- 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఓటర్ జాబితా ఎప్పటికప్పుడు తాజాగా ఉండేలా చేర్పులు మార్పులకు రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజయేం దిర బోయి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తనఛాంబర్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆన్లైన్లో రోజువారి ఓటర్ నమోదు అవుతున్న పాం 6,7,8 ల పరిష్కారం, డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకం తదితర అంశములపై కలెక్టర్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నూతన ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు అదేవిధంగా అభ్యంతరాలు, చిరునామా మార్పు బదిలీలు చేసుకునే అవకాశం ఎన్నికల సంఘం నిరంతరం కలిపించిందన్నారు. సమావేశం లో పాల్గొన్న రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎపిక్ కార్డ్ తో ఆధార్ కార్డు లింక్ చేయాలని సూచించారు.సమావేశంలో సూచించిన సలహాలు,సూచనలు ఎన్నికల కమిషన్‌కు పంపించడం జరుగుతుందని తెలిపారుబూత్ లెవెల్ ఏజెంట్ లు నియామకం చేసి జాబితా సమర్పించాలని ఆమె కోరారు సమావేశం లో అర్.డి. ఓ నవీన్,ఎన్నికల డి.టి.జాఫర్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి ఎం.డి. ఇద్రిస్,బి. జె.పి.నుండి పి.రాజేందర్ రెడ్డి, వై.ఎస్.అర్.సి. నుండి సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి పై నమ్మకం ఉంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం దామరగిద్ద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలెక్టర్ పరిశీలించారు. మందుల నిల్వ రిజిస్టర్, వైద్య సిబ్బంది హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది సకాలంలో హాజరై రోగులకు సేవలు అందించాలని ఆదేశించారు. అస్పత్రిలో నిల్వ ఉంచిన మందులను, వ్యాక్సిన్లను ఆమె పరిశీలించారు. అస్పత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందే వైద్య సదుపాయాలపై ఆరా తీశారు. ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఇటీవలే కుటుంబ తగాదాల వల్ల చెవికి గాయమై చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన దామర గిద్ద మండల కేంద్రానికి చెందిన వివాహితతో కలెక్టర్ మాట్లాడారు. నిబంధనల ప్రకారం

మిగతా 2లో

# ఇసుక సౌలభ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్**



**గద్వాల మేజర్ న్యూస్:** గురువారం రాజోలీ మండలం తుమ్మిళ గ్రామంలో గుర్తించబడిన ఇసుక డీ-సిల్టేషన్ ప్రదేశాన్ని కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అక్కడి భౌగోళిక పరిస్థితులను స్వయంగా గమనించి,ఇసుక తవ్వకాల ప్రక్రియ,భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలు,పర్యావరణ పరిరక్షణ అంశాలపై సంబంధిత అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక తవ్వకాలు పూర్తి పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని,ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సరఫరా వ్యవస్థను మెరుగుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు,నిర్మాణ రంగానికి ,ప్రభుత్వ ప్రాజెక్టులకు అవసరమైన ఇసుకను సమర్థవంతంగా అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మైనింగ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ( టిఎస్ఎండిసి ) ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న

మిగతా 2లో

# చదువు సహాయానికి సిద్ధం

**- ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థుల భవిష్యత్తు కోసం విద్యాభివృద్ధికి అవసరమైన ఏ సహాయాన్నైనా అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. గురువారం సాయంత్రం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల ప్లాంట్‌ను ఎమ్మెల్సీ ప్రారంభించారు. అలాగే, కళాశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెన్‌ను ప్రారంభించి, పూల మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ కష్టపడి చదివి తల్లిదండ్రులకు, అధ్యాపకులకు మంచి పేరు తీసుకురావాలని, దీని ద్వారా తమ గ్రామాల గౌరవాన్ని పెంచాలని సూచించారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ముఖ్యంగా డ్రగ్స్ వాడకాన్ని పూర్తిగా నివారించాలని హెచ్చరించారు. అమ్మాయిలతో ప్రత్యేకంగా మాట్లాడిన ఎమ్మెల్సీ, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు పాటించాలని, సాధ్యమైనంత వరకు మొబైల్ ఫోన్ వినియోగాన్ని తగ్గించి చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి పేర్కొన్నారు. భవిష్యత్తులో కళాశాలలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టేందుకు తన వంతుగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. అంజయ్య, కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాసరావు, ముజీబ్, శేఖర్, అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ధన్వాడ మండల తైబజారు బహిరంగ వేలం

**ధన్వాడ మేజర్ న్యూస్ :** 2025-2026 సంవత్సరముకు ధన్వాడ గ్రామ పంచాయతి నందు తేది: 25-03-2025 మంగళవారము ఉదయము 10-00 ని!!కు గ్రామపంచాయతి కార్యాలయ ఆవరణయందు దిగువ తెలిపిన నిబంధనలకు అనుగుణంగా తైబజారు బహిరంగ వేలము జరుపబడును అని గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రావు తెలిపారు. ఇట్టి వేలంలో పాల్గొనదలచిన వారు తేది 24/03/2025 నాడు మధ్యహ్నం 3గం, ల లోపు ధన్వాడ గ్రామ పంచాయతీ కార్యాలయము నందు 2,00,000/- నగదు డిపాజిట్చెల్లించి రసీదుపొందగలరు. గడువు తరువాత వచ్చిన డిపాజిట్లు స్వీకరించబడవు. మరియు డిపాజిట్ చేసిన వారు మాత్రమే వేలం పొందుటకు అర్హులు అని గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తెలిపారు.

## డిగ్రీ ఎగ్జామ్స్ ఫీజు గడువు పొడగించండి పిడిఎస్‌యు



**మహబూబ్ నగర్ పియూ మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు పవన్ కుమార్ ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ రాజ్కుమార్ కు వినతిపత్రం ఇచ్చారు.పరీక్ష ఫీజు గడువు నిన్నటితో ముగిసింది.చాలా మంది పేద విద్యార్థులు పరీక్ష ఫీజు కట్టలేకపోయారు .పది రోజులు పరీక్ష ఫీజు రుసుము పెంచాలని ప్రగశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు వెంకటేష్, శ్రీకాంత్, రాజు, తో పాటు ఎం ఎస్ ఎఫ్ నాయకుడు గణేష్ పాల్గొన్నారు.

## పలు గ్రామాలను సందర్శించిన ఎంపీడీఓ,ఎంపీఓ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పల్లెగడ్డ, తిమ్మాయపల్లి, పుట్టోనిపల్లితండా, పోమాల, కొల్లూరు గ్రామాలలో నర్సరీలను ఎంపీడీవో జయరాం నాయక్, ఎంపీఓ భద్రూ నాయక్ లు గురువారం సంయుక్తంగా పరిశీలించి, సూచనలు చేశారు.తిమ్మయ్యపల్లిలో అంగన్వాడి సెంటర్ ను సందర్శించి, వంటలను పరిశీలించి బాగున్నాయన్నారు.పోమాలలో పెద్దచెరువు కట్టపైన ఉన్న ఈత చెట్లను పరిశీలించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి క్రాంతి కుమార్, అంగన్వాడీ టీచర్ రమాదేవి,నర్సరీల నిర్వాహకులు తదితరులు ఉన్నారు.

## దేవరకద్రలో పశువుల సంత బహిరంగ వేలం 47 లక్షల 36, వేలు



**దేవరకద్ర, మేజర్ న్యూస్** .దేవరకద్ర మున్సిపాలిటీ లో సంత వేలం మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ మహేష్, కమిషనర్ లక్ష్మారెడ్డి, అధ్యక్షతన పశువుల సంత వేలం పాట వేయగా 47 లక్షల 36 వేలుకు.ఆది హనుమంత్ రెడ్డి దక్కించుకున్నారు. గొర్రెల సంత వేలం వేయగా 15 లక్షల 36 వేల పాట పాడి కురువ రాంపండు దక్కించుకున్నారు. తై బజార్ వేలం పాట నిర్వహించగా 6 లక్షల 6 వేలకు కురువ బీరప్ప పాట పాడి దక్కించుకున్నారు.ఈ వేలం పాటలో దేవరకద్ర మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మహేష్, మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి, ఈవో సిత్య నాయక్, ఎస్సై బి నాగన్న, అడ్డాకుల ఎస్సై, వేణుగోపాల్, పోలీస్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

## చలివెంద్రాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** వేసవిలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ఏర్పాటు చేస్తున్న చలివెంద్రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు. గురువారం వీపనగండ్ల గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఆర్ టీసి బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రంను తహసీల్దార్ వరలక్ష్మి. ఎంపిడిఓ శ్రీనివాసరావుతో కలిసి ఆయన ప్రారంభించారు. మండల కేంద్రానికి వివిధ అవసరరాల నిమిత్తం వచ్చే ప్రజలకు చలివేంద్రం ఎంతోదాహధపడి వేసవితాపం నుండి ఉపశామానం పొందుతారని ఆయన అన్నారు. చలివెంద్రాన్ని నిర్వాహకులు భాధ్యతతో నిర్వహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపిఓ శేఖర్ గౌడు. పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డి. అంగన్వాడీ. ఆశ కార్యకర్తలు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతు చేసి పంటలు కాపాడాలి : బికేఎస్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం బైరం కొండ గ్రామం కంకర మిషన్ పక్కన రామప్ప పొలం పక్కలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కాలిపోయి ఎనిమిది రోజులవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని దాంతో పంటలు ఎండి పోతున్నాయని బి కే ఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా ఒకప్రకటనలో ఆవే దన వ్యక్తం చేశారు. రైతులు ఎన్నో మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని అన్నారు. ఇంతవరకు రిపేరు చేయనీ కారణంగా పంటలన్నీ ఎండిపోతున్నవని 10 మంది రైతులు వేరుశెనగ వరి పంట సాగు చేశారని తెలిపారు. ఆరుగాలం కన్న తిప్పలు పడి శ్రమించి విత్తనం అల్లుకొని కలుపులు తీసి పొట్ట దశకు వచ్చే సమయం లోపల ఈ పంటలకు నీరందక అపార నష్టం జరిగే అవకాశం ఉందన్నారు. వెంటనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను మరమ్మతు చేసి రైతుల పంటలకు నిరందించి న్యాయం చేయవలసిందిగా కోరారు.

## పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు మరియు పెన్నుల పంపిణీ



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చందాపూర్ గ్రామంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ ఫ్యాడ్లు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు మిత్రులు పాల్గొన్నారు.

## వేరుశనగ క్వింటాలకు గరిష్ట ధర 6851.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వేరుశనగ క్వింటాలకు గరిష్ట ధర 6851, మధ్యంతర ధర 6429, కనిష్ట ధర 5304 ధర పలికిందిని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ యార్డ్ ఆధ్వర్యంలో రైతులకు త్రాగునీటి సదుపాయం, మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మార్కెట్ యార్డులో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు, రైతులు తమ పంటను నాణ్యతగా మార్కెట్ కు తేవాలని సూచించారు, 87 మంది రైతులు 435 క్వింటాల వేరుశనగను మార్కెట్లో విక్రయించడం జరిగిందని సెక్రటరీ శివరాజ్ పేర్కొన్నారు.

## ఆక్రమణకు గురి అవుతున్న పెద్దమందడి చెన్నకేశవస్వామి దేవాలయం రోడ్డు

**- ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోండి**

**- తాసిల్దార్‌కు పెద్దమందడి గ్రామస్తుల ఫిర్యాదు**





**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయం రోడ్డు ఆక్రమణకు గురి అవుతుందని పెద్ద మందడి గ్రామస్తులు గురువారం తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు రోడ్డును ఆక్రమించి ఫంక్షన్ హాల్ నిర్మాణం చేస్తున్న వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. శ్రీ చెన్నకేశవ దేవాలయనికి రోడ్డు నక్ష బాట “33” ఫీట్లు వెడల్పు ఉన్నదని కట్టెల పుల్లన్న యాదవ్ అనే వ్యక్తి ఆక్రమించడం జరుగుతుందని పుల్లన్న యాదవ్ ఫంక్షన్ హాల్ నిర్మాణం కాంపౌండ్ కొరకు బునాది తీయడం జరిగింది కావున గ్రామ ప్రజలు అట్టి నిర్మాణం ని ఆపడం జరిగింది కావున తాసిల్దారు అక్కడికి వచ్చి సర్వేను పురమాయించి హద్దులు ఏర్పాటు చేయగలరని గ్రామస్తులు తాసిల్దార్ను కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ వెంకటస్వామి చెన్నకేశ, దేవాలయ కమిటీ చైర్మన్ ఎద్దుల రాధాకృష్ణసాగర్,సింగల్ విండో డైరెక్టర్ వాకిటి నరేష్, ఇటికెల ప్రవీణ్ కుమార్ రెడ్డి, సూర్యవంశం శ్రీనివాసులు, సూర్యవంశం నారాయణ, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆస్పత్రులలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

బాధితురాలికి తగిన న్యాయం, సాయం చేయాలని అక్కడే ఉన్న సఖీ కేంద్ర నిర్వాహకురాలు క్రాంతి రేఖకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ సౌభాగ్య లక్ష్మి, తహాసిల్దార్ జలీల్, ఎంపీడీవో సాయి లక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక సౌలభ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇసుక డీ-సిల్టేషన్ ప్రదేశాన్ని సందర్శించారు. ఇక్కడ ఇప్పటికే ఇసుక నిల్వ ఉన్నట్లు గమనించి,దాని సరఫరాను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. నీటిపారుదల, రెవెన్యూ,మైనింగ్ శాఖలు సమన్వయంతో పని చేసి,ఇసుక తవ్వకం,నిల్వ,సరఫరాను సమర్థంగా నిర్వహించాలని ఆదేశించారు. అంతకుముందు కలెక్టర్ తుమ్మల ఎత్తిపోతుల పథకాన్ని సందర్శించి, ప్రాజెక్టు పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా నీటి నిల్వలు, ఇన్‌డెంట్ చేసిన నీటి సరఫరా,సాగు అవసరాలు,తాగునీటి వినియోగం, భవిష్యత్తులో చేపట్టాల్సిన చర్యలపై అధికారుల నుండి వివరాలు తెలుసుకున్నారు.నీటి సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ.డి మైనింగ్ అధికారి రమణ,ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాస్ ,తహశీల్దార్ రామ్ మోహన్, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు డైల్ యువర్ డియం కార్యక్రమము

నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: పట్టణ మరియు కోస్గి పరిసర ప్రాంతాల ప్రజల కోసం నేడు ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు డైల్ యువర్ డియం కార్యక్రమము నిర్వహించబడునట్లు డిపో మేనేజర్ లావణ్య గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ అవకాశమును సద్వినియోగం చేసుకుని ప్రయాణికులు ఫోన్ నెంబర్ కు 73 82 82 62 93 కు ఫోన్ చేసి తగు సమస్యలు సలహాలు సూచనలను తెలియజేయలని వారు కోరారు

## 108 అంబులెన్స్ వాహనంను తనిఖీ చేసిన క్వాలిటీ ఆడిటర్



**రేవల్లి మేజర్ న్యూస్ :** రేవల్లి మండల కేంద్రంలోని 108 వాహనాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర క్వాలిటీ ఆడిటర్ కిషోర్, జిల్లా కోఆర్డినేటర్ రత్నమయ్యలు తనిఖీలు చేశారు. అంబులెన్స్ లోని పరికరాలు, రికార్డులు పరిశీలించారు. వారు మాట్లాడుతూ అంబులెన్స్ సిబ్బంది ఘటన స్థలానికి త్వరగా చేరుకొని బాధితులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. బాధితుల పట్ల జాగ్రత్త తీసుకోవాలని చెప్పారు, 108 వాహన సిబ్బందికి ఉన్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇయంటి జయప్రకాష్, లోకేష్, గోవింద్ పాల్గొన్నారు.

## సబ్ జైల్‌ను సందర్శించి న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ జి సబిత



**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** రాష్ట్ర [illegible] ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రెటరీ జి సబిత నాగర్ కర్నూల్ కేంద్రంలోని సబ్ జైల్‌ను గురువారం నాడు సందర్శించి జైలులో ఉన్న ఖైదీలకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు జైలు పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు ఖైదీలకు వండే ఆహార పదార్థాలను వంటగదిని పరిశీలించారు తదనంతరం ఖైదీలతో మాట్లాడుతూ అడ్వకేట్‌ని పెట్టుకోలేని పరిస్థితిలో ఉన్నవారికి ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తామన్నారు పిల్లలకు మహిళలకు ఎస్సీ ఎస్టీలకు సంవత్సర ఆదాయం మూడు లక్షల లోపు ఉన్నవారికి ఉచితంగా న్యాయవాదిని నియమిస్తాం అన్నారు ఈ కార్యక్రమంలో జైల్ సూపర్ఇండెంట్ నాగరాజు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు పనులకు భూమి పూజా చేసిన ధరూర్ మండల మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దపాడు గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనులకు మాజీ జెడ్పిటిసి పద్మ వెంకటేశ్వర రెడ్డి భూమి పుజా చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోతుందని, ప్రతి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులో తీసుకవచ్చి అభివృద్ధి చేస్తామని పద్మ వెంకటేశ్వర రెడ్డి అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ విజయ్ భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి గ్రామస్తులు పార్టీ నాయకులు, కార్యకర్తలు అధికారులు ఉన్నారు...

## ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి ని సన్మానించిన శివన్న సైన్యం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** బీసీలకు చట్టసభల్లో మరియు ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం శాసన సభలో ప్రవేశపెట్టి ఆమోదం పొందిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం రోజు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి కి సన్మానం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శివన్న సైన్యం జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కురువ మనోజ్ పట్టణ అధ్యక్షుడు సలీం దొడ్డి కార్తీక్, గడ్డం వినోద్ జరంగ్ రాము ,మసి పవన్ పాల్గొనడం జరిగింది

## నిర్దేశించిన లక్ష్యాన్ని గడువులోపు పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** నిర్దేశించిన లక్ష్యాన్ని నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం దామరగిద్ద మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గ్రామీణాభివృద్ధి శాఖ, సెర్ప్ కార్యక్రమాల అమలు తీరుపై సంబంధిత అధికారులు, ఉద్యోగులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బ్యాంకు లింకేజీ లో వంద శాతం టార్గెట్ ను నాలుగు రోజుల్లోపు పూర్తి చేయాలన్నారు. మిగతా మండలాలలో వంద శాతం టార్గెట్ పూర్తయినా.. దామరగిద్ద మండలంలో ఇంకా 94 శాతమే ఉండటంతో కలెక్టర్ ఏపీఎంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూ ఎంటర్ ప్రైజెస్, అకౌంట్స్ నిర్వహణ ఎంత వరకు వచ్చిందని ఆమె అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఉపాధి హామీ పనులు ఎలా కొనసాగుతున్నాయని అడిగారు. కొన్ని గ్రామాలలో ఉపాధి పనులకు కేవలం పదిమంది మాత్రమే వస్తున్నారని, కూలీలను మొబులైజ్ ఎందుకు చేయడం లేదని కలెక్టర్ ప్రశ్నించారు. ఎంపీడీవో మండలంలో ఏం చేస్తున్నారని నిలదీశారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. సమావేశానికి టెక్నికల్ అసిస్టెంట్ హాజరు కాకపోవడం తో షోకాజ్ నోటీసు ఇవ్వాలని ఎంపీడీవో ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిలక్ష్మి, తహసిల్దార్ జలీల్, అదనపు డిఆర్డిఓ అంజయ్య, డిపిఎం జయన్న, ఏపీఎం, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేయాలి డివైఎఫ్ఐ

### - నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ నూతన డివిజన్ కమిటీని జిల్లా అధ్యక్షుడు వర్దం సైదులు ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షుడుగా రంజిత్ కుమార్ డివిజన్ కార్యదర్శిగా మహేష్ డివిజన్ ఉపాధ్యక్షులు సాయి, సహాయకార్యదర్శి కొండల్ కమిటీ సభ్యులుగా మధు ఆంజనేయులు రవి సంజు కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా డివైఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులకు హామీ ఇవ్వడం జరిగింది కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయాన్ని తుంగలో తొక్కడం జరిగిందన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకి నిరుద్యోగ భృతి కింద 4000 రూపాయలని తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు నిరుద్యోగ భృతి ఇవ్వక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపలేకపోవడంతో నిరుద్యోగులు నిరాశతో ఉన్నారని గుర్తు చేశారు నాగర్ కర్నూల్ జిల్లాలో పరిశ్రమలని స్థాపించి నల్లమల నిరుద్యోగులకి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సూచించారు నిరుద్యోగులకి చదువుకోవడానికి కోచింగ్ సెంటర్లని ఏర్పాటు చేయాలని కోరారు నిరుద్యోగ సమస్యలు పరిష్కారం చేయకుంటే నిరుద్యోగులు కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు

## కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు పెంచాలి : సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్, శ్రీనివాసులు




**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్లో నిధులు పెంచాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్, శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్, శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన 3,04,965 కోట్ల బడ్జెట్ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన మేనిఫెస్టో అమలుకు, ప్రస్తుత ప్రతిపాదనలకు ఎలాంటి పొంతనలేదన్నారు, మహిళలకు 2500 ఇస్తామన్న పథకానికి నిధులు సరిపడ కేటాయించలేదని కేవలం 4000 కోట్లు మాత్రమే ప్రతిపాదించారని అన్నారు. అదేవిధంగా 30 లక్షల కుటుంబాలకు ఇల్లు లేని వారు ఉన్నారని, నాలుగు లక్షల మందికి మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రతిపాదన పెట్టారని అన్నారు, అసంఘటిత రంగ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికుల్లో పెద్ద ఎత్తున మహిళలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు, ఇండ్లు లేని పేదలు ఈ దేశానికి సంపద సృష్టించే అసంఘటిత రంగంలో పనిచేసే వాళ్లే ఎక్కువ ఉన్నారన్నారు, 40 లక్షల మంది వ్యవసాయ కార్మికులు రాష్ట్రంలో ఉంటే కేవలం 5 లక్షల మందికి మాత్రమే పరిమితం చేయడంతో వ్యవసాయ కూలీలకు అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. విద్యారంగానికి గతం కంటే 0.2% నిధులు మాత్రమే పెంచారని విద్యారంగమంతా ప్రైవేటు పరం అయిందన్నారు, ఫీజుల దోపిడీ నీ అరికట్టాలంటే బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, రేషన్ కార్డుల ద్వారా పేదలకు 14 రకాల సరుకులను ఇచ్చేందుకు కేటాయింపులు ఉండాలని మొత్తం సంక్షేమ సంఘం లో 6 గ్యారెంటీలకు ఈ ఏడాది కూడా అమలు అయ్యే పరిస్థితి కనిపించడం లేదని అన్నారు. అసంఘటిత రంగ కార్మికులకు బడ్జెట్ ను సవరించి నిధులు కేటాయించాలని ఆయన తెలిపారు, నేడు ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని హమాలీలు నిర్మాణ కార్మికులు అసంఘటిత రంగ కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సివిల్ సప్లై గోదాం హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య, గ్రానైట్ హమాలి యూనియన్ అధ్యక్షులు ఆంజనేయులు, నాయకులు మల్లయ్య, యాదయ్య, సిఐటియు నాయకురాలు గున్నమ్మ తదితరులు ఉన్నారు.

## బుర్కా ధరించి దొంగతనానికి పాల్పడ్డ మహిళలను అరెస్టు చేసిన పోలీసులు



**అచ్చంపేట మేజర్ న్యూస్. :** అచ్చంపేట పట్టణంలో నీ టీచర్స్ కాలనీలో గత నెల 16న బుర్కా ధరించిన మహిళలు అద్దెకు ఇల్లు కావాలంటూ ముస్లింల ఇంటిలోకి వెళ్లి ఇంట్లో ఉన్న మహిళల గొంతులో ఉన్న బంగారు నగలను చోరీచేసిన మహిళలను గురువారం పోలీసులు అరెస్టు చేశారని అచ్చంపేట డిఎస్పి తెలిపారు. గురువారం పట్టణంలోని డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గత నెల 16న పట్టణంలోని వెంకటేశ్వర కాలనీలో ఆన్లైన్లో తెప్పించుకున్న బురకాలు ధరించి వెంకటేశ్వర కాలనీలో దొంగతనానికి పాల్పడ్డ ఇద్దరు మహిళలను డిఎస్పి శ్రీనివాస్, సిఐ రవీందర్, ఎస్సై ఇందిరమ్మ ఆధ్వర్యంలో చాకచక్యంగా పట్టుకొని అరెస్టు చేశారని, వారిపై ఏ1గా అశ్విని అచ్చంపేట ఎ2గా చాపల శ్రావణి లపై కేసు నమోదు చేయడం జరిగిందని, చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేసిన డిఎస్పి శ్రీనివాసులును, సీఐ రవీందర్ ను, ఎస్సై ఇందిరమ్మను అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణంలో సీసీ కెమెరాలు ఉండడం వల్ల దొంగలను గుర్తించడం సులభం అవుతుందని సాధ్యమైనంతవరకు వ్యాపారులు అందరు సిసి కెమెరాలు వినియోగించుకోవాలని సూచించారు. పట్టణంలో కొత్త వ్యక్తులు కనిపించిన అనుమానాస్పదంగా తిరుగుతున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సీసీ కెమెరాలు ఉండడం వల్ల ఇటువంటి చర్యలను రోడ్డు ప్రమాదాలను, తొందరగా గుర్తించే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలో ఒక నెలలోనే ఇటువంటి దొంగతనాలు 30 దాకా జరిగే జరిగాయని తెలిపారు.

## రైస్ మిల్ మీద సివిల్ సప్లయర్స్ డిఎం తనిఖీ

### - రైస్ మిల్ ఓనర్ కేసు నమోదు

**చిన్నంబావి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని పెద్దదగడ గ్రామ సమీపంలో ఉన్న మహతి ట్రేడర్స్ రైస్ మిల్ మీద సివిల్ సప్లయర్స్ డిఎం జగన్ అక్కస్మిక దాడి చేసి వారు గవర్నమెంట్ కు గత రెండు సంవత్సరాల నుంచి 2022-2023 ఖరీఫ్ లో ప్రభుత్వానికి అప్పజెప్పవలసిన బియ్యం ఇవ్వక పోవడం వల్ల వారి మీద మొత్తంగా 11 కోట్ల 48 లక్షల 72 వేల 339 రూపాయల ఫైన్ విధించడం జరిగింది మరియు ఓనర్ అయినా లక్ష్మీ భార్గవ్ మీద కేసు నమోదు చేయడమైనది స్థానిక ఎస్సై జగన్ మోహన్ తెలిపారు

**LOST OF DOCUMENT**

This is to certified that, on 18.03.2025 at 14.00 hours SMT.S.Rajamani W/o Narshimulu, age.48 yrs, R/o H.No: 3-54 Gaddegudem Village came to Devarakadra Police Station and submitted a petition stating that, On 14.03.2025while she along with her husband was proceeding towards Devarakadra To Mahabubnagar on their Bus Traveling, BusNo: TS06UB9983 she misplaced her Original registered sale deed documents No.6471/1989 which was got registration on 01.03.1989 On that, she put all efforts to trace out the same document, but in vain. Finally she requested to trace out the same.
On receipt of the above petition, made G.D entry and I along with my men were made al efforts to trace out the Original registered sale deed document No. 6471/1989But all efforts are in vain.
Hence certified

## నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ఏర్పాట్లు పూర్తి సెంటర్లను పరిశీలించిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలంలో నేటినుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షల సెంటర్లు జడ్.పి.హెచ్.ఎస్ ధరూర్, మార్లబీడ్, ఉప్పేర్లలో ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయి, చీఫ్ సూపర్ ఇంటెండెంట్ లు డిపార్ట్మెంట్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, పరీక్ష నిర్వాహణ-విధానాల గూర్చి నియమాలను స్పష్టం చేశారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ విషయంలో బహు జాగ్రత్త వహించాలని సూచించారు. ఎవరు సెల్ ఫోన్లు ఉపయోగించకూడదని, పరీక్ష విధులకు సంబంధం లేని ఎవరినైనా కేంద్రంలోనికి అనుమతించవద్దని సూచించారు. విద్యార్థులు తమ తమ సామర్థ్యాల మేరకు ప్రశాంతంగా పరీక్షలు రాసే వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సకల పరీక్షల సిబ్బందిని కోరారు. మండల పరిధిలో 754 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు అవుతున్నారు. 389 బాలురు 365 బాలికలు విద్యార్థులందరూ ధైర్యంతో, నిబ్బరంగా, నిజాయితీగా పరీక్షలను రాయాలని కోరడం జరిగింది.

## బీసీలకు రిజర్వేషన్ పెంచిన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** శాసనసభలో బీసీలకు రిజర్వేషన్ 42 శాతానికి పెంచుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో నారాయణపేట పట్టణ ప్రధాన కార్యదర్శి సంక్లపురం మల్లేష్ బీసీ సంఘం తరఫున ధన్యవాదా లు తెలియజేశారు 1994 నుండి కూడా 27 శాతానికి నోచుకోని బీసీ రిజర్వేషన్ను కులగణన చేసి ప్రభుత్వం ఏర్పాటు జరిగిన 14 నెలల లోపే బీసీ రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపిన వివిధ పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు

## త్వరలో పేట బిజెపి జిల్లా కార్యాలయం ప్రారంభం

### - జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో నిర్మాణం పూర్తి అవుతున్న భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాల యాన్ని నారాయణ పేట జిల్లా బీజేపీ అధ్యక్షులు సత్య యాదవ్ , పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ పరిశీలించారు, ఈ సందర్భంగా కార్యాలయం పనులు ముగింపు దశకు చేరుకున్నాయనీ త్వరలో అన్ని వసతులతో కూడిన జిల్లా బిజెపి కార్యాలయం ప్రారంబించు కుంటా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్య క్షులుసాయిబన్న, బి జె వై ఎం జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ కమలాపూర్ ,దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు, మాజీ కో ఆప్షన్ మెంబర్ కృష్ణా , బి జె వై ఎం పట్టణ అధ్యక్షుడు, జాజాపుర్ మణిశంకర్, కార్యదర్శులు మోహన్, చేతన్ పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన జిల్లా పంచాయతీ అధికారి పి కృష్ణ



**ధన్వాడ మేజర్ న్యూస్ :**ధన్వాడ గ్రామ పంచాయతి ఆధ్వర్యంలో బస్టాండ్ దగ్గర చలివేంద్రం ను జిల్లా పంచాయతి అధికారి పి కృష్ణచేప్రారంభించ బడినది.ఇట్టి కార్యక్రమము లో ఎంపీవో వెంకటేశ్వర్ రెడ్డి , పంచాయతి కార్యదర్శి కె శ్రీనివాసరావు గ్రామపంచాయతీ సిబ్బంది,మాజీ ఎంపీటీసీ జట్రం గోవర్ధన్ గౌడ్ , పంది రామచంద్రయ్య, బోర్ల శివాజీ , చీరాల సుధాకర్ రెడ్డి, జుట్ల సత్యనారాయణ గౌడ్, ఒగ్గు వెంకట రాములు, చిట్టెం రాఘవేందర్ రెడ్డి, కెంచే రఘువీర్ , ద్యావరీ మల్లేష్ గౌడ్, నరేందర్ గౌడ్,మరియు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పరీక్షలను శ్రద్ధగా రాయాలి : జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఒత్తిడి ఆందోళనకు గురి కాకుండా ప్రశాంతంగా పరీక్షలకు హాజరుకండి, ఎస్ఎస్సి పరీక్షల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పదోతరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధం సకాలంలో పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు చేరుకోవాలి, విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి పరీక్షా కేంద్రాల చుట్టూ 144 సెక్షన్,10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన, నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని, దోమలపెంట, ఎస్ఎల్‌బిసి ఇన్లేట్ 1 ఆఫీస్ నుండి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా విద్యార్థులందరూ శ్రద్ధగా పరీక్షలను రాయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలియజేశారు. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే 10,598, మంది విద్యార్థుల కోసం 60, పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా మున్సిపల్, పంచాయతీ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల రవాణా సౌకర్యార్థం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడిపించాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల కొరకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు సకాలంలో చేరుకునేందుకు ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రాథమిక వైద్యం అందించేందుకు పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉండేలా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులకు సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ను కట్టుదిట్టంగా అమలు చేయాలని, సమీపంలో గల జిరాక్స్ సెంటర్ లను మూసివేయాలని, మాస్ కాపీయింగ్, జరగకుండా ప్రత్యేక తనిఖీ బృందాలు నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు, ప్రశ్నా పత్రాల రవాణా భద్రత కోసం పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షలు ముగిసిన తర్వాత సమాధాన పత్రాలను పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు మధ్య తరలించేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించాలని, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులను ఆదేశించారు

## విజయోత్సవ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత

### - రాహుల్ గాంధీ మాట ఇచ్చారు- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తి చేశారు

### - ర్యాలీలో పాల్గొన్న మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్





**గద్వాల మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బిసి రిజర్వేషన్ల బిల్లు,ఎస్సీ వర్గీకరణలకు చట్టబద్ధత కల్పించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ అధ్యక్షతన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్. అంబేద్కర్,జ్యోతిరావు పూలే విగ్రహం వరకు విజయోత్సవ ర్యాలీగా చేరుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించి సాహసోపేతమైన నిర్ణయాన్ని తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రి చిత్రపటాన్నికి పాలాభిషేకం జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత..మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్, టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్,బిసి సంఘం రాష్ట్ర నాయకులు మధుసూదన్ బాబు, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్. కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి చిత్రపటాన్నికి పాలాభిషేకం చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరిత మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు రాజకీయాల్లో ఉద్యోగ అవకాశాలలో 42% రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ కల్పిస్తూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్ అసెంబ్లీ లో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం పొందడం చరిత్ర నిర్ణయమని సరిత హర్షం వ్యక్తం చేశారు. గత సార్వత్రిక ఎన్నికల్లో కామారెడ్డి బిసి డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని అలాగే ఎస్సీ వర్గీకరణ చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రకటించడం జరిగిందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో శాస్త్రీయ పద్ధతిలో సర్వే చేసి ఆ సర్వే ఆధారంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించడం జరిగిందని పార్టీలను ఒప్పించి అసెంబ్లీలో బిల్లును పెట్టడంతో ఆమోదం పొందిందన్నారు. కేంద్ర ప్రభుత్వంలో ఒప్పించి బిల్లు ఆమోదం పొందినందుకు బిజెపి ఎంపీలు కృషి చేసి బీసీలపై ఉన్న తమ చిత్తశుద్ధిని నేర్పించుకోవాలన్నారు.. బీసీలకు రిజర్వేషన్లు పెంచడంపై సీఎం రేవంత్ రెడ్డి కి క్యాబినెట్ మంత్రి గద్వాల్ నియోజకవర్గ ప్రజానీకం తరఫునుండి సరిత ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిపాటి వెంకటేష్, ఎల్లప్ప, డిటిడిసి నర్సింహులు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, భాస్కర్ యాదవ్, అచ్చన్న గౌడ్, కోటేష్, జమ్మిచేడు ఆనంద్, సురేష్,యువజన కాంగ్రెస్ గద్వాల జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, జిల్లా జనరల్ సెక్రటరీ యేసు, డి.ఆర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, తిమోతి, టి ఎన్ ఆర్ జగదీష్,ఆనంద్ గౌడ్,చేపల చిన్న,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,ఎల్కూర్ తిమ్మప్ప, చింతరేవుల సురేష్ ,బెండల రాజేష్,నర్సింహులు, రాజేష్ కుమార్,కీఫాయిత్,జలీల్, కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ, తాలుకా, మండల, గ్రామాల మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ ఆయా స్థాయిల అనుబంధ సంఘాల నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు హాజరైన్నారు.

## సునీతా విలియమ్స్ సురక్షితంగా చేరుకోవడం పట్ల విద్యార్థుల హర్షం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** వ్యోమగామి సునీతా విలియమ్స్ సురక్షితంగా భూమికి రావడంపై విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.భారత సంతతి అమెరికన్ వ్యోమగామి సునీ తా విలియమ్స్ 9 నెలలు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గడిపి అనేక పరి శోధనలు చేసి సురక్షితంగా తిరిగి రావడంపై శ్రీ సాయి స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. 9వ తరగతి హిందీ పాఠ్య పుస్తకంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠ్యపుస్త కాల రచయిత శ్రీ సురేష్ కుమార్ మిశ్రా వ్రాసిన సునీతా విలియమ్స్ పాఠం ను, ఆమె చిత్ర పటాలను చూపుతూ విజయ సంకేతం చూపిస్తూ సంతోషం వ్యక్త పరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సాయిలీల మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సునీతా విలియమ్స్ ను ఆదర్శం తీసుకొని గొప్ప స్థాయికి ఎదగాలని సూచిం చారు.అంతర్జాతీయ అంత రిక్ష కేంద్రంలో అడుగుపెట్టిన మొదటి భారతీయ మహిళ గా,అదే విధంగా అంతరిక్షం లో ఎక్కువ రోజులు గడిపిన మహిళగా రికార్డు నెలకొల్పడం భారతీయు లందరికీ గర్వ కారణము అని అన్నారు.విద్యార్థులు అంద రూ కూడా సునీతా విలి యమ్స్ లాగా పట్టుద ల,అంకితభావం తో చక్కగా చదువుకొని కఠినమైన లక్ష్యా లను సాధించేందుకు ఇష్టం గా కృషి చేయాలని తెలిపారు. ఆమె త్వరగా పూర్తి స్థాయి ఆరోగ్యవంతురాలు అవ్వాలని అందరూ భగవం తుని ప్రార్థించారు .కార్యక్రమంలో కరస్పాండెంట్ సాయిలిల హెచ్ బాలప్ప ఉపాధ్యాయులు అమీనా, హెచ్.నర్సింహా, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివాదల పరిష్కారానికి లోక్అదాలత్ -జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి ఇందిరా




**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం మహబూబ్ నగర్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ(లోక్అదాలత్)ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి మహబూబ్ నగర్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి ఇందిరా హాజరై మాట్లాడుతూ రైతులకు చట్టాల గురించి,రైతు బీమా,పంటల భీమా,అనుకోకుండా పంట నష్టం వాటిల్లినప్పుడు భీమా వాళ్లు నుండి నష్టపరిహారం ఎలా పొందవచ్చునో,బాల కార్మిక వ్యవస్థ,బాల్యవివాహాల,భూసమస్యల,బ్యాంకుల రుణాలు గురించి రైతులకు చక్కగా వివరించారు.ప్రజలు వివాదల పరిష్కారానికి లోక్ అదాలత్ కు వచ్చినప్పుడు మీకు అందుబాటులో ఉంటానని,ప్రజలు లోక్అదాలత్ ను ఉపయోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ శ్రీనివాస్,ఏఎస్ఐ జనార్దన్,నవాబుపేట్ పంచాయతీ కార్యదర్శి నరేష్,లీగల్ ఎయిడ్ కౌన్సిల్సి రామకృష్ణ గౌడ్,ప్యారా లీగల్ వాలంటీర్లు చౌదరి వెంకటేశ్వరప్ప,సురేష్ యాదవ్,రైతులు,గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మాగనూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నల్లగట్టు సమీపంలో ఉన్న కస్తూర్బా బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులతో పాటు ప్రార్థనలో పాల్గొని అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని అన్నారు. అనుక్షణం విద్యార్థులకు అందుబాటులో ఉపాద్యాయులు ఉండాలని సూచించారు. 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు నేటి నుండి జరగబోయే పరీక్షలు ప్రశాంతంగా రాసి మంచి ఫలితాలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గణేష్ కుమార్ పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు



**గోపాలపేట** మండల కేంద్రంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల పదవ తరగతి పరీక్ష కేంద్రం లో ఏర్పాటు పూర్తి చేసినట్లు ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల సెంటర్లో 20 మంది విద్యార్థులు బాలికల ఉన్నత పాఠశాల సెంటర్లో 176 మంది విద్యార్థులు పరీక్షలు రాయన్నట్లు తెలిపారు రెండు పరీక్షా కేంద్రాలను సందర్శించి అన్ని సౌకర్యాలను ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు చీఫ్ సూపర్డెంట్గా మద్దిలేటి మంజులత డిపార్మెంటల్అధికారివెంకటయ్యగౌడ్వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణం చేసుకోండి



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్** మండలం పరిధిలోని అప్పాయపల్లి గ్రామపంచాయతీ సందర్శించి ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన లబ్ధిదారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా ఇల్లు సాంక్షన్ అయినటువంటి లబ్ధిదారులు త్వరగా ఇల్లు కట్టుకునే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించడం జరిగింది. గ్రామపంచాయతీ నందుగల నర్సరీని సందర్శించి నర్సరీలో జెర్మినేషన్ సక్రమంగా వచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాఘవ పంచాయతీ కార్యదర్శి నర్మదా క్షేత్ర సహాయకుడు రమేష్ పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మండల కేంద్రంలోని డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో గురువారం క్షయ వ్యాధిగ్రస్తులకు డిఎంఆర్ ట్రస్ట్ చైర్మన్ దేశాయి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో వితరణ చేసిన న్యూట్రిషన్ కిట్లను ఆసుపత్రి వైద్యులు పంపిణీ చేశారు. మండల పరిధిలోని 30 మంది టీబీ పేషెంట్లకు ప్రతినెల న్యూట్రిషన్ కిట్లను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఫయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సిహెచ్ఓ లు సురేష్, విద్యాసాగర్, వైద్య బృందం నిస్సార్, నికిత, దీపిక, వసంత, రూప, సూపర్వైజర్ సురేందర్, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ చిన్న వెంకటరెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సభ్యుడు శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంది : వనపర్తి ఎమ్మెల్యేతూడి మేఘారెడ్డి

### - వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న జిల్లా ఎస్పీ దంపతులు



**వనపర్తి క్రైమ్ మేజర్ న్యూస్ :** గురువారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్ మలక్ పేట్ హైదరాబాద్ జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ మరియు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్, ఆదర్శ్ సురభి, ఐఏఎస్,వనపర్తి ఎమ్మెల్యే, తూడిమేగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు అపర్ణ తో రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపిఎస్ వారి సతీమణి శ్రీమతి అపర్ణ స్వయంగా వైద్య పరీక్షలు చేయించుకున్నారు వైద్య శిబిరంలో ఉన్నత అధికారి నుండి హెూంగార్డ్స్ వరకు ఈసీజీ, బిపి, షుగర్ పరీక్ష, పల్స్ రేట్, 2డి ఎకో, కంటి, ఎక్సరే, 252 రకాల రక్త పరీక్షలు వివిధ రకాల వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉండి శ్రమిస్తారని, వారికి ఆరోగ్యం కూడా ఎంతో ప్రధానమని చెప్పారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుంది నిత్యం వ్యాయామం చేస్తూ ఎలాంటి రోగాలు దరిచేరకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ కూడా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యా వైద్యంపై ప్రధాన దృష్టి సారించారని కొనియాడారు. అడిగిన వెంటనే వైద్య రంగానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. వనపర్తి జీజీహెచ్ కు, ఎంసిహెచ్ కు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి నియోజకవర్గం లోని పెబ్బేరు కు 30 పడకల ఆసుపత్రి, వనపర్తి లో 500 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర అని, కాబట్టి పోలీసులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీసుఅధికారులు, సిబ్బంది ఎల్లప్పుడు విధినిర్వహణలో ఉండటం వలనతమ ఆరోగ్యంపట్టించు కోకపోవడంతో ఎన్నోరకాలఅనారోగ్యాలకు గురవుతున్నారని ఆరోగ్యంపై అవగాహన ఎంతో ముఖ్యమని, సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు దినచర్య, జీవన విధానం మిగతావారితో పూర్తి భిన్నంగా ఉంటుందని, ఇందుకుగానూ మన ఆరోగ్య పరిరక్షణకై ప్రత్యేక చర్యలు తీసుకొనక తప్పదని అన్నారు. జిల్లా కలెక్టర్ కూడా జిల్లాలో పోలీసు శాఖ బలోపేతానికి ఎంతో సహకారం అందిస్తున్నారని కొనియాడారు. ఏఆర్ విభాగానికి సంబంధించిన హెడ్ క్వార్టర్ నిర్మాణానికి అడిగిన వెంటనే రూ. 10 లక్షలు మంజూరు చేశారని, అదేవిధంగా డిఎస్పి భవనానికి కూడా సహకారం అందించారని తెలిపారు. జిల్లాలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడానికి కూడా కలెక్టర్, ఎమ్మెల్యే సహకరిస్తున్నారని చెప్పారు. అందరం కలిసికట్టుగా పని చేస్తే ఏదైనా సాధించగలమని ఎస్పీ పేర్కొన్నారు. జనరల్ ఫిజీషియన్, ఆర్థోపెడిక్, గైనిక్, కార్డియాలాజి, ఈ ఎన్ టి , డెర్మటాలజీ, ఆప్తమాలజీ పీడియాట్రిషన్, డెంటల్, లో అనుభవజ్ఞులైన డాక్టర్లచే పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు వారి కుటుంబ సభ్యులకు బీపీ, షుగర్, ఈసీజీ, 2డీఈకో,రక్త పరీక్షలు, వైద్యపరీక్షలు వైద్య సేవలు అందించిన డాక్టర్లకు, మరియు ముఖ్యంగా వైద్య శిబిరాన్ని నిర్వహించడంలో ఉదారత చూపిన యశోద ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ డాక్టర్లను ఎస్పీ శాలువతో సన్మానించారు. పోలీసు అధికారులు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు కలిసి మొత్తం 750 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పోలీసుఅధికారులు, సిబ్బంది ఆరోగ్యం మరియు సంక్షేమం పట్ల ఎస్పీ తీసుకుంటున్న శ్రద్ధ విశేషమైనదని, ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు పోలీసు అధికారులు సిబ్బంది ఎస్పీ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాయుధ దళ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి ఇంచార్జ్ అదనపు ఎస్పీ, ఉమామహేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు అపర్ణ, వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, జిల్లా వైద్యాధికారి, శ్రీనివాసులు, వనపర్తి సిఐ, కృష్ణ,కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు,అప్పలనాయుడు, శ్రీనివాస్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు, డాక్టర్ పిజె, బాబు, డాక్టర్ ఇంద్రనీల్, యశోద హాస్పిటల్ మలక్ పేట్, అసిస్టెంట్ మేనేజర్, శివకుమార్, వైద్యులు మరియు వైద్యసిబ్బంది వనపర్తి జిల్లా వైద్య సిబ్బంది, జిల్లాలోని పోలీసు అధికారులు,సిబ్బంది, హెూంగార్డు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం : జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు



**దేవరకద్ర,మేజర్ న్యూస్ :** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు అన్నారు. గురువారం కౌకుంట్ల మండల కేంద్రంలోని ప్యాట్ల కాలనీలో దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సహకారంతో సిసి రోడ్ల పనులను ప్రారంభించిన కిషన్ రావు మరియు గ్రామ ప్రజలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన కార్యక్రమాలను చేపట్టుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అతి తక్కువ సమయంలోనే ప్రతి గ్రామంలోని అభివృద్ధి పనులకు చేపడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను గుర్తించి, గ్రామస్తులు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో యువజన అధ్యక్షులు నరేష్, గ్రామ అధ్యక్షులు ప్రభు, ఓబిసి అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు తుమ్మల నరసింహారెడ్డి, వడ్ల సురేంద్ర చారి, మన్నెపు రెడ్డి, వలియొద్దిన్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,ఆశన్న, మాజీ వార్డ్ నెంబర్ నీలి శ్రీనివాసులు, ఉషన్న, జానకి రాములు, గిరి, ప్రసాద్, నీలి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ కేటాయింపులో బిసిలకు అన్యాయం

### -బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



**జడ్చర్ల మేజర్ న్యూస్ :** బడ్జెట్ కేటాయింపులో బీసీలను విస్మరించి రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. జడ్చర్ల మండల కేంద్రంలోని బీసీ జాగృతి సేన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 3 లక్షల 4వేల 965 కోట్ల వార్షిక బడ్జెట్ లో 56శాతంకు పైగా ఉన్న బీసీలకు కేవలం 11405 కోట్ల బడ్జెట్ కేటాయించి రాష్ట్ర ప్రభుత్వం బీసీలను దగా చేసిందని మండిపడ్డారు. బీసీ డిక్లరేషన్ హామీ మేరకు బీసీ ఉప ప్రణాళిక ఏర్పాటు చేసి 50వేల కోట్ల బడ్జెట్ కేటాయించి బీసీ ల సమగ్ర అభివృద్ధి కి పాటు పడాలని, ప్రైవేట్ రంగం లో కూడా 42శాతం రిజర్వేషన్ లు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ది చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్, కార్మికవిభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్ కుమార్, జిల్లా నాయకులు కుర్వగడ్డపల్లి గోపాల్, ఎం ఆర్ పి ఎస్ నాయకులు బీమ్ రాజ్, మండల కార్యదర్శి సురబి రఘు, మండల సహాయ కార్యదర్శి చెన్నయ్య, చాపల శ్రీనివాస్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
21 మార్చి 2025

## దళిత జనాభా కనుగుణంగా నిధులు కేటాయించాలి : కెవిపిఎస్



**పాలమూరు మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం నిన్న ప్రవేశపెట్టిన బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా కనుగుణంగా నిధులు కేటాయించాలని, చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు నిధులు కేటాయించాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాణిక్యరాజు, ఎం కురుమయ్య డిమాండ్ చేశారు.అంబేద్కర్ అభయస్థానికి ఏకాడ 75%ూ% కోట్లు నిధులు కేటాయించాలని, రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా గురువారం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ దగ్గర కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా లో వారు మాట్లాడారు.రాష్ట్రంలో దళితుల జనాభా 18 శాతం ఉందని,రాష్ట్రంలో 64 లక్షలు జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చేందుకు బడ్జెట్ ను సవరించాలన్నారు. కేటాయించిన నిధులు ఖర్చు చేయకుండా దళితుల అభివృద్ధి ఎలా జరుగుతుందన్నారు. ఇప్పుడు 40వేల కోట్లు కేటాయించి ఖర్చు చేయకుంటే దళితులను మోసం చేయడమేనన్నారు.ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసి శ్వేత పత్రం విడుదల చేయాలని దళితుల అభివృద్ధి శాఖకు మంత్రి ని నియమించాలని కోరారు.కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు మనోహర్, పట్నం సంగం జిల్లా నాయకులు చంద్రకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు భరత్, టౌన్ నాయకుడు నందు, సురేష్ పాల్గొన్నారు

## పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి



**చారకొండ, మేజర్ న్యూస్** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పది పరీక్షల కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో ఝాన్సీరాణి తెలిపారు. గురువారం పది పరీక్ష కేంద్రాన్ని తహసీల్దార్ అద్దంకి సునిత, ఎంఈవో ఝాన్సీరాణి, ఎస్ఐ శంషోద్దీన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ మండం లోని చారకొండ జడ్పీహెచ్ఎస్లో 87, జూపల్లి జడ్పీహెచ్ఎస్లో 22, కేజీబీవీలో 37, విశ్వాశాంతి హైస్కూల్లో 31, మొత్తం 177 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలి పారు. 22 మంది తెలుగు మీడియం. 155 మంది ఇంగ్లీష్ మీడియం విద్యార్థులున్నారని చెప్పారు. చీఫ్ సూపరిండెంట్ శ్రీనివాసులు, డిపార్ట్మెంటల్ అధికారి మురళీదర్ రెడ్డితో పాటు 9 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు వివరించారు. పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు తాగునీటి వసతి, వైద్యసదుపాయం కల్పించినట్లు తెలిపారు. పరీక్ష సమయంలో ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరుగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్ఐ శంషోద్దీన్ పేర్కొన్నారు.

## పరీక్షలను పండుగల భావించాలి
### - అంబటిపల్లి జిహెచ్ఎం జ్యోతి రాణి
### - పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పంపిణీ



**లింగాల, మేజర్ న్యూస్:** ఎలాంటి భయాందోళనకు లోను కాకుండా విద్యార్థులు పరీక్షలను పండుగల భావించి సంతోషంగా ఉంటూ ఏకాగ్రతతో చదివి పరీక్షలను రాసి ప్రతిభను చాటుకోవాలని అంబటిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జ్యోతి రాణి సూచించారు. అంబటిపల్లి వాస్తవ్యులైన జంబుల రాజేశ్వర్ రెడ్డి వితరణ చేసిన పరీక్ష ప్యాడ్ పెన్నులు పెన్సిల్లు స్కేల్ తదితర వాటిని 43 మంది పదో తరగతి విద్యార్థులకు గురువారం ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి దాతలు ముందుకు రావడం ఆదర్శనీయమని అన్నారు. రంగారెడ్డి జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న జంబుల రాజేశ్వర్ రెడ్డి పుట్టిన గడ్డపై మమకారంతో మాతృభూమి రుణం తెచ్చుకోవడంలో భాగంగా సేవా దృక్పథంతో విద్యాభివృద్ధికి తోడ్పాటు అందించడం స్ఫూర్తిదాయకమన్నారు. విద్యార్థులకు ప్రతి ఏడాది మాదిరిగానే ఈ విద్యా సంవత్సరంలో అంబటిపల్లి పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులను ఆగస్టు నెలలో అందజేయనున్నట్లు వెల్లడించారు. పరీక్షల్లో విద్యార్థులు శ్రమించాలని అన్నారు. ఉన్నత చదువులకు 10వ తరగతి పునాది వంటిదని లక్ష్యసాధనకు కృషి చేస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు.

## పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు అవుతున్న నేటికి పేదలకు ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా మాటలతో కాలం గడుపుతున్నది అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ ఆవేదన వ్యక్తంచేశారు గురువారం జిల్లా కేంద్రం లో ని కామ్రేడ్ లక్ష్మణాచారి భవన్లో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి కానుక ఇందిరమ్మ ఇల్లు అని అలాగే జనవరి 26 వరకు రైతు రుణమాఫీ రెండు లక్షల వరకు అని రైతు భరోసా ఏది సక్రమంగా అమలు చేయకుండా ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతున్నదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 16 సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు కార్పొరేషన్ల ద్వారా రుణాలు ఇవ్వకుండా ఉన్న పరిస్థితి నెలకొన్నది ఈ ప్రభుత్వమైన ఆయా కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేసి బడుగు బలహీన వర్గాలకు దళితులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తారని సబ్సిడీ ద్వారా వాహనాలు ఇస్తుందని ఆశిస్తే నిరాశ మిగిలిందని చెప్పారు. చేవెళ్ల దళిత డిక్లరేషన్ నేటికీ ఇది విధానం రూపొందించకుండా పెండింగ్లో పెట్టిందన్నారు. అంబేద్కర్ పేరున గత ప్రభుత్వం దళిత బంధు పేరుమీద ఎలా ఇచ్చిందో అలాగే మా ప్రభుత్వం ప్రజా పాలన ప్రభుత్వం ప్రతి దళిత యువకుడికి 12 లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి నేటికీ అమలు పరచడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం చేవెళ్ల దళిత డిక్లరేషన్ను అమలుపడిచే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం గత 14 నెలలుగా అప్పుల పేరు చెప్పి కాలం గడుపుతున్నారు. 6 గ్యారంటీల అమలుకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. నిరుపేదలకు పేదలకు బడుగు బలహీన వర్గాలకు ఇళ్ల స్థలాలు ఇల్లు ఇవ్వాలని లేని పక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని చేయించారు. అలాగే రాష్ట్ర బడ్జెట్లో ప్రవేశపెట్టిన పద్దులు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఎలా ఖర్చు చేస్తారు, దళితుల రుణాలు ఎలా చెల్లిస్తారు, దళిత వాడల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపడతారు అని పద్దుల వారీగా డబ్బులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే కేశవలు గౌడ్, ఎస్ఎండి ఫయాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు టీ నరసింహ, ఈర్లచంద్రమౌళి, కొమ్ము భరత్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్, డి హెచ్ పి ఎస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చావా సినిమా ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** హిందూ హృదయ సామ్రాట్ మరాఠా పోరాటయోధుడు చత్రపతి శివాజీ మహారాజ్ కుమారుడు చత్రపతి శంభాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కించిన దేశభక్తి మూవీ చావా సినిమాను బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ గురువారం రోజు జిల్లా కేంద్రంలోని శ్రీనివాస థియేటర్ లో ఉదయం ప్రదర్శనను సరస్వతి శిశు మందిర్ విద్యార్థులకు మరియు జాతీయ భావాలు గల యువకులకు ఉచితంగా సినిమా ప్రదర్శనను ఏర్పాటు చేయించి విద్యార్థులతో పాటు సినిమాను వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ దేశ స్వాతంత్రం తరువాత అత్యధిక కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు చత్రపతి శివాజీ మహారాణ ప్రతాప్ శంబాజీ మహారాజ్ లాంటి పోరాటయోధుల చరిత్రలను వక్రీకరించి ముస్లింలు మొగలుల పాలనను చరిత్ర పాఠాలలో చేర్పించి హైందవ పోరాటయోధుల చరిత్రను మరుగున పడేయడం జరిగిందని చత్రపతి శివాజీ మహారాజ్ తనయుడు శంబాజీ మహారాజ్ జీవిత చరిత్ర ఆధారంగా రూపొందిన చిత్రం నేటి యువతీ యువకులలో జాతీయ భావం పెంపొందించే విధంగా అద్భుతంగా సినిమా తీయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం చావా మూవీని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు ఉచిత ప్రదర్శన ఏర్పాటు చేయించి తద్వారా దేశభక్తి భావాన్ని పెంపొందించే విధంగా ఆలోచించాలని పేర్కొన్నారు సినిమా వీక్షించిన వారిలో ఓబీసీ మోర్చా బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి జ్యోతి రమణ ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, యువమోర్చా అధ్యక్షుడు ఎద్దుల రాజు మండల ప్రధాన కార్యదర్శి పోతు శ్రీనివాసులు ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ నవీన్ చారి ఉందే కోటి అంజి ఎల్ల స్వామి దుప్పల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను దైవాలుగా భావించాలి: వీ రజని




**వనపర్తి రాజీవ్ చౌక్ మేజర్ న్యూస్ :** వనపర్తి లోని సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వృద్ధులకు చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను దైవాలుగా భావించి వారికి వృద్ధాప్య వయసులో సేవ తీసుకోవాలి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు పిల్లలు వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రుల కనీస అవసరాలను తీర్చకపోయిన వారికి గృహంలో స్థానం కల్పించకపోయినా సీనియర్ సిటిజన్ ఆక్ట్ 2007 ప్రకారం రూరల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కు తమ పిల్లలనుండి నెలకు సరిపడు డబ్బులు ఇప్పించాలని మెయింటెనెన్స్ కంప్లైంట్ ఇవ్వవచ్చు అని తెలియజేశారు అత్యధికంగా పదివేల రూపాయల వరకు మెయింటెనెన్స్ అమౌంట్ కోరవచ్చని తెలిపారు అదేవిధంగా పిల్లలు లేని వారి ఆస్తి తదనంతరం ఎవరికి చెందుతుందో వారి ద్వారా కూడా మెయింటెనెన్స్ కోరవచ్చు అని మరియు దత్తత తీసుకున్న పిల్లల నుండి కూడా మెయింటెనెన్స్ కోరవచ్చు అని తెలియజేశారు ఎవరైనా తల్లిదండ్రులను నిరాశ్రయులను చేస్తే 14567 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి కంప్లైంట్ చేయాలని సూచించారు అదేవిధంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పనితీరు గురించి మరియు ఏ విధముగా సంస్థ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రజలకు , విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పిస్తుందో తెలియజేశారు న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ అసిస్టెంట్ కౌన్సిల్ ఎం రఘు, జిల్లా సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ మరియు మండల సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు నాగేంద్రం గౌడ్ పాల్గొన్నారు.

## కళలు విద్యార్థులలో ఆలోచన శక్తిని పెంపొందిస్తాయి: సి ఐ



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ (పెబ్బేరు) :** కళలు విద్యార్థుల మానసిక వికాసానికి దోహదం చేస్తాయనీ కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాంబాబు,వనపర్తి ప్రజా వైద్యశాల డెరైక్టర్ డా.యల్.మురళీధర్ అన్నారు. బుధవారం రాత్రి పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హై స్కూల్ లో జరిగిన 25వ వార్షికోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సి ఐ మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు కళలపై ఆసక్తిని పెంచాలని కళలు వారిలో ఏకాగ్రతను పెంచే ఆలోచనా శక్తిని పెంచుతాయని అన్నారు.అదేవిధంగా బాల్యం నుంచే పిల్లల్లో సంస్కారాన్ని నేర్పాలని తద్వారా వారు తమ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దబడుతారని సూచించారు.పాఠశాల మౌలిక వసతుల కల్పన కోసం గ్రామస్తులు అందించిన చేయూతను అతిథులు కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పలుస శంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% పాఠ్య పుస్తకాలు,మధ్యాహ్నం భోజనం,దుస్తులు, నోట్ బక్ లు ఉచితంగా అందిస్తోందని పాఠశాలలను బలోపేత%శీ% చేసుకోవడంలో ప్రతి ఒక్కరూ సహరించాలని తమ అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన విద్యార్థుల తల్లిదండ్రుల పాదపూజ,సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి,డిసిఇబి సెక్రటరీ యస్. చంద్ర శేఖర్, ఎసిజిఇ గణేష్ కుమార్,ఎంఇఒ లు జయరాములు,మద్దిలేటి,శ్రీనివాస్ గౌడ్,ఆర్ డి ఎస్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకురాలు చిన్నమ్మ థామస్ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వరప్రసాద్ రావు,సూర శేఖర్,మహిపాల్ రెడ్డి,నరసింహ గౌడ్,ఈశ్వర్ రెడ్డి,మైనోద్దీన్ గ్రామస్తులు నరేందర్ రెడ్డి,స్వరాజ్యం బాబు,విక్రమ్ గౌడ్,ఆనంద్,బిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు. ఘనంగా యాపర్ల జడ్పీ హై స్కూల్ సిల్వర్ జూబ్లీ వార్షికోత్సవం.

## మాజీ ఎంపిటిసి వెంకట్ రాములును సన్మానించిన దేవరకద్ర గ్రామస్తులు



**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీటీసీ వెంకట్ రాములు గత పది రోజుల క్రితం నేషనల్ గ్లోబల్ సంస్థ వాళ్ళు వెంకట్రాములు చేసిన సేవలను గుర్తించి చిన్న స్థాయి నుంచి సమాజ సేవ చేస్తూ ఎదుగుతున్న సందర్భంగా గ్లోబల్ సంస్థ వారు పర్యవేక్షణ చేసి గుర్తించి వారికి డాక్టర్ రెట్ అవార్డును అందజేశారు. ఓ సందర్భంగా దేవరకర గ్రామానికి చెందిన గ్రామస్తులు మండల నాయకులు కార్యకర్తలు కలిసి వారిని సలవుతో సత్కరించి ఘనంగా సన్మానించారు..

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ రామ్ రెడ్డి తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15 రోజుల నుండి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్షలు అందరి సహకారంతో ఎలాంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా నిర్వహించడం జరిగిందన్నారు, సహకరించిన ప్రతి ఒక్కరికి రామ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, చివరి రోజు ద్వితీయ సంవత్సరం కెమిస్ట్రీ, ఎకనామిక్స్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని, 1172 మంది విద్యార్థులకు గాను,1129 మంది విద్యార్థులు హాజరయ్యారని, 43 మంది విద్యార్థులు గైహాజరైనట్లు ఎగ్జామ్ చీఫ్ సూపరిండెంట్ రామ్ రెడ్డి పేర్కొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**లింగాల,మేజర్ న్యూస్:** అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో గురువారం జరిగింది.ఎస్సై నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఓర్సు లింగస్వామి (55) తన ఇంట్లో ఒంటరిగా ఉంటున్నాడు.కాగా బుధవారం రాత్రి తన ఇంట్లో నిద్రించాడు. గురువారం ఉదయం అతని బంధువులు వెళ్లి చూసేసరికి తన ఇంట్లో ఉరి వేసుకొని మృతి చెందాడు.వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో లింగాల ఎస్సై నాగరాజు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య సంవత్సరం క్రితం మృతి చెందింది. లింగస్వామికి ఇద్దరు కుమారులు కలరు. మృతుడి అన్న బాలస్వామి ఫిర్యాదు మేరకు సీఐ రవీందర్ పర్యవేక్షణలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు విద్యా, ఉద్యోగ రంగాలు, స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై బిల్లు ఆమోదించి చట్టం చేసి నందుకు, ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా రాజీవ్ యువ వికాసం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడానికి బడ్జెట్లో రూ. 7000 కోట్లు కేటాయించినందుకు కృతజ్ఞతగా వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేశామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వము నెరవేరుస్తుందని నాయకులు అన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి.



**రాజాపూర్ మేజర్ న్యూస్.** మోత్కులకుంటా తండా గ్రామ పంచాయతీలోని గుండ్ల చంద్రియ తాండకు చెందిన సభవాట్ భోజ్యా నాయక్(55) అనారోగ్యంతో మరణించా రు.మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చింపోడ్ అభిమన్యు రెడ్డి.అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది.

## ఉద్యోగస్తులపై దాడి చేయడం అమానుషం

### - తెలంగాణ ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుక్ హుస్సేన్

**పాలమూరు మేజర్ న్యూస్ :** తైనూర్ భైంసామండలకార్యాలయంలో పనిచేయుచున్నఒక ఉద్యోగిపై కొంతమంది దుండగులుఅకారణంగా దాడులు చేసి తీవ్రంగా గాయపరచడం అమానుషం అని తెలంగాణ ఆల్ మే వ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారుక్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. కొంతమంది దుండగులు ఉద్దేశపూర్వకంగా ముస్లిం వర్గానికి చెందిన ఉద్యోగస్తులను టార్గెట్ చేసిదాడులు చేసే సంస్కృతి కి తెరలేపడం దుర్మార్గం అన్నారు. ఇలాంటి దాడులు నివారించకుంటే భవిష్యత్తు ప్రమాదకరంగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం వెంటనే స్పందించి ఉద్యోగులపై దాడులు అరికట్టాలని,ఉద్యోగిపై దాడి చేసిన వారిని గుర్తించి సుమోటో కేసు బుక్ చేసి దోషులను చట్ట పరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

## నేటి నుంచి ఎస్ఎస్సి పరీక్షలు ప్రారంభం



**అమరచింత, మేజర్ న్యూస్:** పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణ నేపథ్యంలో గురువారం అమరచింత మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, డిఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఈఓ భాస్కర్ సింగ్ తెలిపారు. నేటి నుంచి (శుక్రవారం) ప్రారంభమయ్యే ఎస్ఎస్సి పరీక్షల గాను అమరచింతలో ఏర్పాటు చేసిన రెండు కేంద్రాలలో విద్యార్థులు పరీక్షలను వ్రాస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రంలో 150 మంది విద్యార్థులు, అలాగే డి ఎంఆర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 103 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలను వ్రాస్తున్నట్లు తెలిపారు. మొత్తం 253 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలను వ్రాస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల పరిధిలోని నాగల్ కడుమూర్, ఈర్లదిన్నె, మస్తీపూర్, కేజీబీవీ, విజేత హై స్కూల్, అమరచింత మున్సిపాలిటీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నట్లు తెలిపారు.

## మరికల్ తైబజారు బహిరంగ వేలంపాట... పంచాయతీ కార్యదర్శి శ్యామ్ సుందర్ రెడ్డి

### - 24 మార్చి 2025 సోమవారం రోజు మరికల్ తైబజార్ వేలంపాటు

**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో సోమవారం జరిగే వారంతపు సంతకు గాను 2025-2026 సంవత్సరానికి గాను మరికల్ తైబజార్ వేలం పాటను ఈ నెల 24న సోమవారం మరికల్ గ్రామపంచాయతీ ఆవరణంలో మరికల్ తైబజార్ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని మరికల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ తైబజార్ వేలంపాటలో పాల్గొంటున్న వారు 50వేల రూపాయలను గ్రామపంచాయతీకి డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు.ఆసక్తి కలిగిన వారు 24వ తేదీ ఉదయం 10 గంటల లోపు డిపాజిట్ చెల్లించాలని కోరారు. తేది 24.3.2025 అనగా సోమవారం ఉదయం 11 గంటలకు మరికల్ గ్రామపంచాయతీ ఆవరణలో తైబజారు వేలంపాట నిర్వహించబడుతుందని తెలిపారు. కాబట్టి ఆసక్తి గలవారు ఇట్టి వేలం పాటలో పాల్గొనగలరని కోరారు.

## డీకే అరుణమ్మకు భద్రత పెంచాలి :బీజేవైఎం రాష్ట్ర నాయకులు ప్రవీణ్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** అర్ధరాత్రి ఒక ఆగంతకుడు పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ ఇంట్లో చొరబడడం పట్ల రాష్ట్రంలో ప్రస్తుత శాంతిభద్రతలు ఏవిదంగా ఉన్నాయో అర్థమవుతుంది అని, నిందితుడిని త్వరగా అరెస్ట్ చేసి దీనిలో దాగి ఉన్న కుట్రకోణాన్ని విచారణ చేయాలనీ అలాగే అరుణమ్మ కి భద్రతను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేవైఎం రాష్ట్ర నాయకులు ప్రవీణ్ రెడ్డి హెచ్చరించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో కుమ్మరి రవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతునికి సంతాపం తెలుపుతూ రూ. 5000లు ఆర్థిక సాయం సమకూర్చగా స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ కాటారం శంకర్, జనసీల రాకేష్, తిమ్మాపురం రాఘవేందర్, నేరేడు కొమ్మ మల్లేష్, కుమ్మరి వెంకటేష్, కుమ్మరి నరసింహ, కుమ్మరి ఆశన్న లు మృతదేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల పరిధిలోని కందూరులో కుమ్మరి రవి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి మున్నూరు రమేష్ మృతునికి సంతాపం తెలుపుతూ రూ. 5000లు ఆర్థిక సాయం సమకూర్చగా స్థానిక నాయకులు మాజీ ఉపసర్పంచ్ కాటారం శంకర్, జనసీల రాకేష్, తిమ్మాపురం రాఘవేందర్, నేరేడు కొమ్మ మల్లేష్, కుమ్మరి వెంకటేష్, కుమ్మరి నరసింహ, కుమ్మరి ఆశన్న లు మృతదేహానికి నివాళి అర్పించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు.

## మాజీ సర్పంచ్ దుగ్గి విశ్వనాథం సేవలు చిరస్మరణీయం

### - సిపిఐ జిల్లా నాయకులు డాక్టర్ చిలువేరు శ్రీనివాసులు



**చారకొండ: మేజర్ న్యూస్** చారకొండ మాజీ సర్పంచ్ దుగ్గి విశ్వనాథం గ్రామానికి చేసిన సేవలు చిరస్మరణీయమని సీపీఐ జిల్లా నాయకుడు డాక్టర్ చిలివేరు శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ దుగ్గి విశ్వనాథం జయంతి వేడుకలను సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ఆయన స్థూపం వద్ద పూలమాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా నాయకుడు శ్రీనివాసులు మాట్లాడుతూ చారకొండ సర్పంచ్ గా 14 ఏళ్ల పాటు దుగ్గి విశ్వనాథం కొనసాగి గ్రామాభివృద్ధికి ఎనలేని సేవలు అందించారని కొనియడారు. కార్యక్రమంలో దుగ్గి విశ్వనాథం కుమారుడు దుగ్గి అనిల్, నాయకులు జెల్ల కృష్ణయ్యగౌడ్, చింతపల్లి శంకరయ్యగౌడ్, కలగోని నారయ్య గౌడ్, భూత్పురు శంకరయ్య, బ్రహ్మం, మద్ది నారయణరెడ్డి, చింతపల్లి చండీశ్వర్ గౌడ్, సురేష్ బాబు, లెనిన్ బాబు, మైబెల్లి, లక్ష్మయ్య, వెంకటరెడ్డి వివిధ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గా శాంసుందర్ రావు, కార్యదర్శి గా షఫీ ఉల్లా



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల్ బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం గురువారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. సాయంత్రం 4గంటల వరకు విత్ డ్రా తరువాత పూర్తి జాబితాను ఎన్నికల అధికారి పూజారి శ్రీధర్ విడుదల చేశారు. గద్వాల బార్ అసోసియే షన్ అధ్యక్షులు గా న్యాయవాది శామ్ సుందర్ రావు, ఉపాధ్యక్షులుగా న్యాయవాది గుండయ్య, కార్యదర్శిగా న్యావాది కొండాపురం షఫీ ఉల్లా, సంయుక్త కార్యదర్శి గా న్యాయ వాదికె. దామోదర్, కోశాధికారి గా న్యాయవాది,విశ్వనాథ్ గౌడ్,గ్రంథాలయ కార్యదర్శి గా న్యాయ వాదిమన్యం కొండా, క్రీడా కార్యదర్శి గా న్యాయ వాది రామకృష్ణ , కార్యనిర్వాహక సభ్యులు గా న్యాయవాదులు పి. మాధవి లత, డి. వెంకట్ రమణ రెడ్డి పటేల్ శేషి రెడ్డి, మధుసూదన్ బాబు లు ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి, పూజారి శ్రీధర్ ప్రకటించారు. ఎన్నికల అధికారిగా న్యాయవాది పూజారి శ్రీధర్ వ్యవహారించారు.

## పదో తరగతి పరీక్ష సెంటర్లను పరిశీలించిన ఎంఈఓ సురేష్

**మల్దకల్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో నేటినుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షల సెంటర్లు జడ్.పి.హెచ్.ఎస్ మల్దకల్, ప్రైమరీ స్కూల్ మల్దకల్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మల్దకల్ ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయి, ఎంఈఓ సురేష్, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి,పరీక్ష నిర్వాహణ-విధానాల గూర్చి నియమాలను స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎవరు కూడా సెల్ ఫోన్లు ఉపయోగించకూడదని, పరీక్ష విధులకు సంబంధం లేని ఎవరినైనా కేంద్రంలోనికి అనుమతించవద్దని సూచించారు.విద్యార్థులు తమ, తమ సామర్థ్యాల మేరకు ప్రశాంతంగా పరీక్షలు రాసే వాతావరణాన్ని కల్పించాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సకల పరీక్షల సిబ్బందిని కోరారు. మండల పరిధిలో 479 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు అవుతున్నారు. విద్యార్థులందరూ ధైర్యంతో, నిబ్బరంగా, నిజాయితీగా పరీక్షలను రాయాలని ఎంఈఓ సురేష్ కోరడం జరిగింది.

## శ్రీ తిమ్మప్ప స్వామికి బంగారు హారం వితరణ



**మల్దకల్ మేజర్ న్యూస్:** ఆదిశిల క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి గద్వాల కు చెందిన బాణాల విజయసారథి దంపతులు 5 గ్రాముల బంగారు హారం బహూకరించారు. గురువారం శ్రీ తిమ్మప్ప స్వామి దేవాలయంలో జరిగిన కార్యక్రమం లో ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావుకు అందజేయగా పూజలు నిర్వహించారు. ప్రతి పౌర్ణమికి జరిగే స్వామివారి కల్యాణానికి కూడా హారం అలంకరించాలని భక్తులు కోరారు. అనంతరం బాణాల విజయసారథి దంపతులను స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకం అందజేసి ఆశీస్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

## దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో బస్టాండ్ దగ్గర డిపిఓ నాగేంద్రం ఆదేశాల మేరకు గురువారం చలివేంద్రాన్ని మండల తహసిల్దార్ ముసాయిదా బేగం, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, ఎంపీ ఓ, పి. రాజశేఖర్, చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు వారు అన్నారు. అనంతరం వేసవికాలంలో ఎండలు విపరీతంగా ఉన్న కారణంగా వేసవికాలం పూర్తయ్యే వరకు చలివేంద్రంలో ప్రతిరోజు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందిస్తున్నట్లు వారు తెలిపారు.

## జిల్లాలో సాగుచేసిన వరి పంటను కాపాడుకునేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్.:** జిల్లాలో ప్రస్తుతం సాగు అవుతున్న వరి పంటను కాపాడుకునే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో కొన్ని చోట్ల భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో బోర్ల కింద వేసిన వరి పంటలు ఎండిపోయే ప్రమాదం నెలకొన్నదని మండల, క్లస్టర్ వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలు ఎండిపోకుండా కాపాడుకునేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ విద్యుత్ సమస్య ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సమస్యను పరిష్కరించి పంటను కాపాడుకునే ప్రయత్నం చేద్దామని సూచించారు. త్వరలో పంట కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని అందువల్ల వెంటనే దొడ్డు రకం, సన్న రకం ధాన్యాన్ని ఏ విధంగా గుర్తించాలి, కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఏ విధంగా ఉండాలి అనే విషయాల పై వ్యవసాయ విస్తీర్ణాధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ విస్తిర్ణాధికారులు శిక్షణ పొందిన అనంతరం వారు కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ, అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పామాయిల్ సాగు పట్ల రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలి సరైన సాగునీరు లేక బోర్ల కింద వరి పంట సాగు చేస్తున్న రైతులు ఇబ్బంది పడుతున్నారని అలాంటి వారు పామాయిల్ సాగు చేస్తే ఎంతో లాభదాయకంగా ఉంటుందని తెలియజేశారు. రైతులకు ఇదేవిషయాన్ని అవగాహన కల్పించి పామాయిల్ సాగుకు ప్రోత్సహించాలని ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. పంట సాగు మొదలు నాలుగు సంవత్సరాల వరకు రైతులకు ప్రభుత్వం ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందని, అంతర పంట చేసుకునే అవకాశం తో పాటు పంటను కంపెనీ వారే కొనుగోలు చేస్తారని తెలిపారు. నాలుగు సంవత్సరాలు చూసుకుంటే 35 సంవత్సరాల పాటు లాభాలను అర్జించవచ్చని తెలిపారు. జిల్లాలోని ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ సైతం నిర్మాణంలో ఉందనే విషయాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి మంగళవారం రైతు వేదికల్లో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. రైతులను ఇప్పటికే సాగు చేస్తున్న పామాయిల్ తోటలకు తీసుకువెళ్ళి చూపించాలని సూచించారు. జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి అక్బర్, ఏ.డి. లు మహిత, చంద్రశేఖర్, దామోదర్, ఉద్యానవనం, వ్యవసాయ శాఖ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దంతనూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండలం దంతనూరు గ్రామంలో ఇచ్చిన మాట ప్రకారం ఇండ్లు ఇస్తున్న ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి, ఎమ్మెల్యే జియంఆర్ %ఎబ% జీవితాంతం రుణపడి ఉంటామని తెలియజేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు. దంతనూర్ గ్రామంలో 3 కోట్ల రూపాయలతో మంజూరైన 60 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించి నేడు వేముల పల్లవి, సుజాత ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ గత పదేండ్ల బి.ఆర్.ఎస్.పాలనలో దంతనూర్ గ్రామంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన అప్పులకు మిత్తిలు కట్టుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు, అలాగే ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ విడతల వారీగా ఇస్తామని తెలియజేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు ఇస్తామని మాయమాటలు చెప్పి రెండుసార్లు ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు పేద ప్రజలకు ఇండ్లు మంజూరు చేయడమే కాక నేడు ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ చేర్మెన్ ప్రశాంత్, అధ్యక్షులు నాగన్న, మార్కెట్ డైరెక్టర్ పావని, నాగరాజు మండల సినియర్ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి పదో తరగతి పరీక్ష సెంటర్లను పరిశీలించిన ఎంఈఓ సురేష్



**మల్దకల్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో నేటినుంచి 10వ తరగతి పబ్లిక్ పరీక్షల సెంటర్లు జడ్.పి.హెచ్.ఎస్ మల్దకల్, ప్రైమరీ స్కూల్ మల్దకల్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ మల్దకల్ ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయి, ఎంఈఓ సురేష్, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి,పరీక్ష నిర్వాహణ-విధానాల గూర్చి నియమాలను స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎవరు కూడా సెల్ ఫోన్లు ఉపయోగించకూడదని, పరీక్ష విధులకు సంబంధం లేని ఎవరినైనా కేంద్రంలోనికి అనుమతించవద్దని సూచించారు.విద్యార్థులు తమ, తమ సామర్థ్యాల మేరకు ప్రశాంతంగా పరీక్షలు రాసే వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సకల పరీక్షల సిబ్బందిని కోరారు. మండల పరిధిలో 479 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు హాజరు అవుతున్నారు. విద్యార్థులందరూ ధైర్యంతో, నిబ్బరంగా, నిజాయితీగా పరీక్షలను రాయాలని ఎంఈఓ సురేష్ కోరడం జరిగింది.

## రెవెన్యూ సంబంధిత అర్జీలను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ప్రజలనుండి వచ్చే రెవెన్యూ సంబంధిత అర్జీలను పరిశీలించి తగిన కారణాన్ని సరిగ్గా వివరిస్తూ వాటిని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో తహసీల్దార్లు, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు సరిగ్గా రిప్లై ఇవ్వాలని, ప్రజావాణి ఫిర్యాదులను తిరస్కరించకూడదని, సిఎం ప్రజావాణి నుండి వచ్చే ఫిర్యాదులకు త్వరితగతిన సమాధానాలు ఇవ్వాలని, మండలంలో పని జరగడం లేదని జిల్లా స్థాయి ప్రజావాణికి భూ సమస్యల పై పెద్ద సంఖ్యలో పిర్యాదులు వస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో భూ సంబంధిత సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొత్త దరఖాస్తులను తీసుకుని వాటిని పరిశీలించి స్థానిక ఎంఎల్ఏ లకు తెలియచేయాలని. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను ఇవ్వాలని. హెడ్ క్వార్టర్ నుండి ఇరవై కిలోమీటర్ల దూరములోపల వున్న దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గం లో రెండు నుండి ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించి ప్రపోజల్స్ పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. కోర్టు కేసులు, ధరణి వంటి అంశాలపై దృష్టి సారించాలని, ధరణి ఆపరేటర్లు, మీసేవ ఆపరేటర్లు ఇటువంటి తప్పు చేయకుండా వారిపై దృష్టి కేంద్రీకరించాలని కలెక్టర్ అన్నారు. నేటి నుండి ఎస్.ఎస్.సి పరీక్షలు మొదలవుతున్నాయని, ఉదయం 9:30 కు పరీక్ష మొదలవుతుందని, త్రాగునీరు, విద్యార్థులు నేల మీద కాకుండా కుర్చీలపై కూర్చుని ఎగ్జామ్ రాసే విధంగా ఏర్పాటు చేయాలని, వారికి ట్రాన్స్పోర్టేషన్ ప్రాబ్లం లేకుండా చూసుకోవాలని, పరీక్ష కేంద్రాల వద్ద పరిశుభ్రతను పాటించాలని, పరీక్ష కేంద్రాల లోపలికి విద్యార్థులకు, ఇన్విజిలేటర్లు, ఇతర అధికారుల మొబైల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించకూడదని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ మోహన్ రావు, ఆర్డీఓ నవీన్, సర్వే అండ్ లాండ్ రికార్డు అధికారి కిషన్ రావు,గృహ నిర్మాణ శాఖ పి.డి.వైద్యం భాస్కర్ మండలాల తహ సిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం లోపించింది..

# తగుచర్యలు తీసుకోండి

### - వీపనగండ్ల బీసీ కాలనీ యువకుల విజ్ఞప్తి



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన మా కాలనీ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదని శ్రీ ఆంజనేయ యూత్ సభ్యులు వాపోయారు. గురువారం వీపనగండ్ల బీసీ కాలనీలో యువకులు బృందంగా ఏర్పడి రోడ్ల దుస్థితిని పరిశీలించారు. కాలనీ వాసులకు రోడ్ల దుస్థితిని వివరిస్తూ నీటిని రోడ్లపైకి వదలవద్దని సూచించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి రమేష్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఇంకుడు గుంతలతో కాలనీ ప్రజలకు ప్రయోజనం ఏ మాత్రం లేదని ప్రధాన రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాల్వలు ఏర్పాటు చేయాలనీ మురుగునీటిని రోడ్లపై వదిలే వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. సైడ్ కాల్వల ఏర్పాటు కోసం ఆందోళన కార్యక్రమాలు చెప్పట్టడానికి కూడా వెనుకాడేది లేదని వినతిలో పేర్కొన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాలనీ యువకులు ముంతశేఖర్ యాదవ్. ఎం. శేఖర్. వీరబాబు.సురేష్. డిజె నరేష్.తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు పట్టణంలో బైపాస్ రోడ్ నిర్మించాలి

### - కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే, ఎంపి



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్ ను నిర్మించాలని కేంద్ర రోడ్డు రవాణా మరియు రహదారులు శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని డిల్లీ లోని వారి కార్యాలయం లో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎంపి డికె అరుణతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహబూ బ్నగర్ జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్ ఆ వ శ్యక తను కేంద్రమంత్రికి ఎమ్మెల్యే వివరించారు. గతంలో మున్సిపాలిటీగా ఉన్న మహబూబ్నగర్ ఇప్పుడు మున్సిపల్ కార్పొరేషన్గా రూపాంతరం చెందిందని, అలాగే ఎన్నో నూతన విద్యాసంస్థలు, యూనివర్సిటీలు జిల్లా కేంద్రంలో ఏర్పాటు అవుతున్నాయని, మహబూబ్ నగర్ పట్టణానికి కేవలం ప్రధాన రహదారి ఒక్కటే ఉండడం, పెద్దపెద్ద వాహనాలు సైతం పట్టణంలో నుంచే వెళ్ళడం వల్ల ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని ఆయన వివరించారు. పట్టణ జనాభా కూడా అధికంగా ఉండడంతో సాధారణ వాహనాల రద్దీ అధికంగా అవుతుందని ఆయన కేంద్ర మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయుటకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాలుగున్నర క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత.

**కల్వకుర్తి మేజర్న్యూస్:** నాలుగున్నర క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేయడం జరిగిందని కల్వకుర్తి రెండవ ఎస్సై రామచందర్ జి గురువారం ఒక ప్రకటన తెలిపారు. ఎస్సై రామచందర్ జి తెలిపిన వివరాలు మండల పరిధిలోని పంజుగుల గ్రామంలో జూలూరి రామస్వామి ఇంట్లో పిడిఎస్ బియ్యం ఉన్నాయని నమ్మదగ్గ సమాచారం మేరకు సివిల్ సప్లై డిటి రాఘవేందర్ రెడ్డి తో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు, రామస్వామి ఇంట్లో నాలుగున్నర క్వింటాళ్ల పిడిఎస్ రైసు బస్తాలు నిల్వ ఉంచగా పంచుల సమక్షంలో సీజ్ చేసి సివిల్ సప్లై డిటి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ ఎస్సై రామచందర్ జి పేర్కొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**జడ్చర్ల,మేజర్ న్యూస్:** వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం జడ్చర్ల తహశీల్దార్ కార్యాలయం లో రెవెన్యూ, ఇరిగేషన్, మిషన్ భగీరథ,వ్యవసాయ శాఖ,ఎం. పి.అర్, ఏ.పి. ఓ లతో సమావేశం నిర్వహించి త్రాగు నీటి సమస్య, విద్యుత్, పంటల పరిస్థితి పై కలెక్టర్ సమీక్షించారు. జడ్చర్ల పట్టణం,మండలం లో ప్రస్తుతం త్రాగు నీటి సమస్య లేదని తెలిపారు.త్రాగు నీటి ఎద్దడి నివారణకు ఇప్పటికే పలు చర్యలు చేపట్టినట్లు,మల్ బోయిన పల్లి లో అదనపు పంప్ సెట్ త్రాగు నీరు సరఫరాకు ఇబ్బంది లేకుండా వారం రోజుల్లో పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు త్రాగు నీరు,విద్యుత్ సరఫరా,పంటల పరిస్థితిపై సమీక్షించి తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో వరిసాగు విస్తీర్ణం,భూగర్భ జలాలు ఇంకి పంటలు ఎండిపోయిన వివరాలు వ్యవసాయ అధికారులను తెలుసుకున్నారు. మండలంలో చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి కాకుండా రెవెన్యూ,ఇరిగేషన్ అధికారులు తనిఖీ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.మామిడి కుంటచెరువు,ఇతర చెరువులు ఎఫ్.టిఎల్, బఫర్ జోన్ హద్దులు ఏర్పాటు చేసి ఆక్రమణ చేయకుండా చూడాలని అన్నారు. అలాగే ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారానికి కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలని, కాల్ సెంటర్ల నుంచి దరఖాస్తు దారులందరికి ఫోన్ చేసి ఫీజు చెల్లించేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. దరఖాస్తుదారులు ఈ నెల 31 లోగా ఫీజు చెల్లించి 25 శాతం రాయితీ పొందే అవకాశం వినియోగించుకోవాలని, వారికి అవగాహన కలిగించాలని అన్నారు అనంతరం పోచమ్మ గడ్డ తండా లో రైతు భిక్యా వరి పొలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.3 ఎకరాల్లో వరి పైరు వేసుకున్న అతని పొలం భూగర్భ జలాలు ఇంకి పోవడం తో వరి పైరు ఎండి పోయింది.రైతులకు ఉన్న నీటిని పొదుపుగా వాడుకొని పంటలు ఎండిపోకుండా సలహాలు,సూచనలు అంద చేయాలని వ్యవసాయ అధికారులకు ఆమె సూచించారు. సమావేశంలో తహశీల్దార్ నర్సింహ రావు,ఎం.పి.డి. ఓ విజయ్ కుమార్, ఎం.పి. ఓ సరిత, వ్యవసాయ శాఖ ఏ.డి.ఆంజనేయులు,మండల వ్యవసాయ అధికారి గోపీనాథ్, మిషన్ భగీరథ, విద్యుత్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు

# ఎస్ఎల్ బిసి టన్నెల్‌లో కనిపించని కార్మికుల జాడ

### - ప్రతి రోజు 5 షిఫ్టులుగా 27వ రోజు కొనసాగుతున్న సహాయక చర్యలు

### - డిజాస్టర్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) టన్నెల్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలపై ఉన్నతాధికారుల సమీక్ష, ఆర్మీ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, గురువారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని, దోమలపెంట, ఎస్ ఎల్ బి సి ఇన్లేట్ 1 ఆఫీస్ వద్ద నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆర్మీ జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఆర్మీ, సహాయక బృందాల ఉన్నతాధికారులతో, టన్నెల్ లోపల ప్రమాద ప్రదేశంలో జరుగుతున్న సహాయక చర్యలపై, తిసుకోవాల్సిన భద్రత ప్రమాణాలను విశ్లేషించారు. ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు అధికారులు తెలిపారు. టన్నెల్ లోపల పరిస్థితులను అనుసరించి భద్రతా ప్రమాణాలను పాటిస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నట్లు వివరించారు. టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక పనులకు ఆటంకంగా ఉన్న ఊట నీటిని అధిక సామర్థ్యం గల పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలిపారు. జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారుల సూచనలను పాటిస్తూ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు చేపడుతున్న బృందాలను నిరంతరం అప్రమత్తంగా ఉంచుతున్నట్లు, ప్రమాదంలో చిక్కుకున్న వారు ఉంటున్నట్లు గుర్తించిన ప్రదేశంలో స్టీలును, మట్టిని, సహాయక బృందాలు పూర్తిస్థాయిలో తొలగించేందుకు చర్యలు చేపడుతున్నట్లు, పెద్ద పెద్ద బండ రాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ లోకో ట్రైన్ ద్వారా బయటకు తరలిస్తున్నట్లు తెలియజేశారు. మట్టిని, కన్వేయర్ బెల్ట్, ద్వారా బయటకు పంపే ప్రక్రియ నిరంతరం కొనసాగిస్తున్నట్లు వివరించారు. నీటి ఊటలు, మట్టి ఎక్కువగా ఉండటం వంటి సవాళ్లను అధిగమించేందుకు యంత్రాలు, ప్రత్యేక నిపుణులను రంగంలోకి దించినట్లు తెలిపారు. సహాయక చర్యలు ప్రతి రోజు 5 షిఫ్టులుగా కొనసాగుతున్నాయని, ఉదయం 7 గంటలకు, 11 గంటలకు, మధ్యాహ్నం 3 గంటలకు, రాత్రి 7 గంటలకు, 11 గంటల షిఫ్టుల్లో, ప్రత్యేక సహాయక బృందాలు నిరంతరాయంగా పనిచేయిస్తున్నారని వివరించారు. టన్నెల్ లోపల జరిగే సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమ్యూనికేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వివరించారు. 26 రోజులుగా ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో రాత్రి పగలు తేడా లేకుండా 5 షిఫ్టులుగా పనిచేస్తూ, ప్రమాద ప్రదేశంలో ఉన్న మట్టిని, స్టీల్, బండరాళ్లను తొలగిస్తూ సహాయక చర్యల లో పాల్గొంటున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల సహాయక బృందాలను తెలంగాణ ఆంధ్ర సబ్ ఏరియా జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ అజయ్ మిశ్రా, అధికారు లను అభినందించారు సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారులు, కల్నల్ సురేష్, కల్నల్ పరీక్షిత్ మెహర, వికాస్ సింగ్ ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులు డాక్టర్ హరీష్, జిఎస్ఐ అధికారులు తప్లీ యాల్, భట్టాచార్య, శైలేంద్ర, లక్ష్మణ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ర్యాట్ హోల్ మైనర్స్, అన్వి రోబోటిక్స్ , కడావర్ డాగ్ స్క్వాడ్, జే పి, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు

## 50వేల రూపాయల ఎల్ఓసి లెటర్‌ను అందజేసిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు గద్వాల మండలం కొత్తపల్లి గ్రామనికి చెందిన ఎస్ మమత తండ్రి ఎస్ రాజు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 50,000 రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ సర్పంచ్ అశోక్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు నర్సింహులు, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్యలో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, భూత్పూర్
గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, రూరల్, టౌన్, ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు, అయిజ
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, మద్దూర్
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, పెబ్బేరు, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా :
బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, ఉప్పునుంతల, తిమ్మాజిపేట
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757